

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 22 జనవరి 2026 పేజీలు 10

## హైడ్రా పరిధిలోకి సరూర్‌నగర్ చెరువు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు లభించిన వెంటనే సరూర్‌నగర్ చెరువును హైడ్రా పరిధిలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపడతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. బుధవారం సరూర్‌నగర్ చెరువు మరియు ప్రియదర్శిని పార్కును జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేష్ రెడ్డి, హైడ్రా అధికారులు, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు విస్తీర్ణం, ప్రస్తుత పరిస్థితులు, మురుగు నీటి ప్రవాహం, ఎస్‌టీపీ ప్లాంట్ పనితీరు తదితర అంశాలపై అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సరూర్‌నగర్ చెరువు అసలు విస్తీర్ణం సుమారు 150 ఎకరాలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 90 ఎకరాలకు పరిమితమైందని తెలిపారు. చెరువు చుట్టూ బండ్ లోపల ఉన్న షీల్డ్‌ను తొలగించి, చెరువును పూర్తిస్థాయిలో సుందరీకరించేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు పొంది మార్చి నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. మిగతా 2లో

## వెంకటగిరిలో తాగునీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం

**35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరి ప్రాంత ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలను తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కీలక అడుగు వేశారు. సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన తాగునీటి పైప్‌లైన్ పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ లక్ష్యం: ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులకు ఆదేశాలు: పైప్‌లైన్ పనుల వల్ల స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని జల మండలి అధికారులను ఆదేశించారు. నిధుల మంజూరు: ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, జల మండలి ద్వారా పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని ఆయన తెలిపారు. శాశ్వత పరిష్కారం: పనులు పూర్తయితే వెంకటగిరి ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రతి ఇంటికీ నిరంతర నీటి సరఫరా అందుతుందని భరోసా ఇచ్చారు. మిగతా 2లో

## అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**వినాయక్ నగర్ డివిజన్‌లో రూ.75 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం - ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో రూ.75 లక్షలతో వివిధ అభి వృద్ధి పనులు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమాని కి మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరైనారు. మిగతా 2లో

## మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం
- క్షేత్రస్థాయిలో పర్యటన.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో పైప్‌లైన్ పనుల పరిశీలన

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ పరిధిలో సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మొదటగా జూబ్లీ హిల్స్ రోడ్ నెం.36 పోలీస్టేషన్ ప్రాంతంలో సరియైన సీవరేజ్ అవుట్ లెట్ సరిగ్గా లేని కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో జలమండలి కొత్త 300 మిమీ డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టింది. మిగతా 2లో



# మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి






**మొదటిపేజీ తరువాయి...** ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఈ ప్రాంతంలో సీవరేజ్ పైప్ విస్తరణ పనులు పరిశీలించారు. ఏళ్లనాటి సీవరేజ్ లైన్లు, రోడ్డుకింద పూడుకుపోయినట్టు, దీంతో మట్టి, చెత్త చేరి సీవరేజ్ సాఫీగా చేరకుండా.. ఓవర్ ఫ్లో అవుతున్నట్టు అధికారులు ఎండీకి వివరించారు. అలాగే ఈ ప్రాంతంలో భూగర్భంలో షీట్ రాక్‌ను కట్ చేయాల్సి ఉండటంతో పైప్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. శాశ్వత పరిష్కారం కోసం పనులు వేగవంతం చేసి , తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు.
అనంతరం బంజారాహిల్స్ రోడ్ నెం.12 వద్ద 450 మిమీ డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు. రోడ్డు నెంబర్ 12 సితార గ్రాండ్ నుంచి విరించి ఆసుపత్రి వరకు ఉన్న సీవరేజ్ లైన్ ముప్ఫై ఏళ్ల నాటిది కావడంతో.. ఫ్లో పెరిగి తరుచూ 2 కిలోమీటర్ల మేరకు మురుగు పారేది. దీంతో ఈ ప్రాంతంలో సీవరేజ్ లైన్లను డీ-సిల్టింగ్ చేసి తాత్కాలికంగా సమస్యలని పరిష్కరించేవారు. శాశ్వత పరిష్కారంగా పైప్ లైన్ పునర్నిర్మాణం చేయాలని ఎండీ అశోక్ రెడీ అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేసేందుకు అదనపు సిబ్బంది.. యంత్రాలతో నెలలోపు ఈ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పని ప్రాంతాల్లో భద్రతా నిబంధనలను పాటిస్తూ అవసరమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు ఎండీ ఆదేశించారు. పైప్‌లైన్ నిర్మాణం పనులు పూర్తికాగానే రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



***మొదటిపేజీ తరువాయి...*** ఇందులో భాగంగా వినాయక్ నగర్ సబ్ లైన్స్ రోడ్ నెంబర్ 19, 23 లలో రూ.48 లక్షలతో, అలాగే ఆకుల నారాయణ కాలనీలో రూ.27 లక్షలతో సీసీ రోడ్డు పనులకు వారు కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరే టర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వినాయక్ నగర్ డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తభ శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. మున్ముంద కూడా ఇలాగే మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి, అన్ని కాలనీలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కులు దొమ్మాటి సంతోష్ కుమార్, ఓం ప్రకాష్, బీ ఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, గుత్తి రామచందర్,బద్దం హేమంత్ రెడ్డి, తులసి సురేష్, బంగారు మల్లేష్,గోపాల్, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, చంద్రమౌళి, సర్వేష్ యాదవ్, హేమంత్ పటేల్, ఫరీద్, ప్రభాకర్ గౌడ్, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఆర్. శ్రీనివా స్, పేపర్ శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, కరీం, సంపత్ యాదవ్, అరుణ్, సాయి ప్రసాద్, వినీత్ పాల్గొన్నారు.

## జోగులాంబను దర్శించుకున్న రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : శైవ క్షేత్రం కోటి లిం గాలకు నిల యమైన బాల బ్రహ్మేశ్వర స్వామి ఐదోశక్తి పీఠమైన జోగులాంబ అమ్మవారిని మాఘమాసం ప్రారంభ మొదటి మంగళవారమైన మాఘ విదియ సంద ర్భంగా జోగులాంబ అమ్మవారిని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ సెక్రటరీ పివి రవిశేఖర్‌రెడ్డి దర్శించుకొని హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి తీర్థప్రసాదాలు అందజేసారు.

## కుల్సుంపురా పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా రాములు పదవీ బాధ్యతల స్వీకరణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కుల్సుంపురా పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా రాములు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో భిన్న మతాలకు,అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సహ జీవనం చేస్తుండడం ఎంతో అభినందనీయమన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రలకు ఏలాంటి విఘాతం కలుగకుండా శక్తివంచన లేకుండా తనవంతు పూర్తి కృషి చేస్తానన్నారు. సంఘ విద్రోహ శక్తులమీద ప్రత్యేక నిఘా ఉంచుతామని,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వదిలిపెట్టేదిలేదని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణయే తన ధ్యేయమని, శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వహిస్తున్న తమ పోలీసులకు స్థానిక ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాములు నేపథ్యంలో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.లు,సిబ్బందికల్సి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన ఇన్‌స్పెక్టర్‌కు శుభకాంక్షలు తెలియజేశారు.

## టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జి. బాలకృష్ణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా జి. బాలకృష్ణ నూతనంగా తన ఛాంబర్‌లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. స్థానిక ప్రజల సహకారంతో పోలీస్ స్టేషన్‌లో శాంతిభద్రతలను పరిరక్షిస్తామని, విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు స్థానిక ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఏంతటివారైనా వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా శక్తివంచన లేకుండా తనవంతు పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాలకృష్ణ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.లు,సిబ్బందికల్సి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన ఇన్‌స్పెక్టర్‌కు శుభకాంక్షలు తెలియజేశారు.

# హైడ్రా పరిధిలోకి సరూర్‌నగర్ చెరువు






***మొదటిపేజీ తరువాయి...*** ఏడాది కాలంలో చెరువు అభివృద్ధి పనులు పూర్తిచేస్తామని తెలిపారు. బతుకమ్మ కుంటను అభివృద్ధి చేసిన విధంగానే సరూర్‌నగర్ చెరువును కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. చెరువులోకి మురుగు నీరు రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, షీల్డ్ తొలగింపుతో భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు. ప్రస్తుతం చెరువులో సిల్ట్ గట్టిపడటం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయాయని పేర్కొన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో 1500 అడుగుల లోతులో మాత్రమే నీరు లభిస్తోందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన కమిషనర్, ఎస్‌టీపీ ప్లాంట్‌ను పరిశీలించి అవసరమైతే దాని సామర్థ్యాన్ని పెంచి శుద్ధి చేసిన మంచి నీరు చెరువులో నిల్వ ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. చెరువు అభివృద్ధి అనంతరం గుర్రపు డెక్క వల్ల వచ్చే దుర్వాసన సమస్య ఉండదని, వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా సరైన ఔట్లెట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సరూర్‌నగర్ చెరువు చుట్టూ సుమారు రూ.6 కోట్లతో బండ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రీన్ పార్క్ కాలనీ టాపోవన్ కాలనీ మధ్య చెరువును బ్యూటిఫికేషన్ చేయడానికి మరో రూ.6 కోట్లు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. అలాగే ప్రియదర్శిని పార్కు ముందు అడిషనల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు కాగా టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. రూ.12 కోట్లతో స్ట్రామ్ వాటర్ లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. హైడ్రా కమిషనర్ స్వయంగా చెరువును పరిశీలించి హైడ్రా పరిధిలోకి తీసుకొని అభివృద్ధి చేస్తామని ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సరూర్‌నగర్ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైడ్రా అడిషనల్ కమిషనర్ పాపయ్య, డీఎస్పీ తిరుమల్, డిప్యూటీ సిటీ ప్లానర్ రామ్ రెడ్డి, హైడ్రా ఇన్స్పెక్టర్ సైదులు, కన్సల్టెంట్ యునస్, దేవేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఈఈ కార్తీక్, ప్రాజెక్ట్ ఈఈ రామకృష్ణ, శానిటేషన్ డీఈ చందన, టౌన్ ప్లానింగ్ ఏసీబీ ప్రతాప్, డీఈ రవిచంద్ర, ఏఈ సురేష్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్‌నాథ్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, రామ్ రెడ్డి, రోహిత్, నరేందర్, శ్రీనాథ్, శోభి,ధనరాజ్ గౌడ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వెంకటగిరిలో తాగునీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం



***మొదటిపేజీ తరువాయి...*** ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, సీ.ఎన్. రెడ్డి, భవాని శంకర్, మల్లికార్జున్, నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు జలమండలి విభాగం డీజీఎం ఇంద్రశీలా రాణి, ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాలనీలలో యుజీడీ పైప్ లైన్ వేయాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో యుజిడి కొత్త పైప్ లైన్లు ఏర్పాటు చేసి ఈ సమస్య పరిష్కారం చేయాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. బుధవారం ఆమె, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జీఎం సునీల్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మౌలాలి డివిజన్ పరిధిలోనిరాక్ హిల్ కాలనీ, సాధుల్లానగర్, సంతోషి మానగర్, జీ ఎస్ ఆర్ గార్డెన్, ఎంజే కాలనీ, జవహర్ నగర్ కాలనీలలో యుజీడీ పైప్ లైన్లు ఏర్పాటు చేసి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఇటీవల జీహెచ్ఎంసీ సమావేశంలో కమిషనర్, మేయర్ ప్రకటిం చిన స్పెషల్ కార్పొరేటర్ బడ్జెట్లో ఆయా కాలనీలలో యుజీడీ కొత్త పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖ ర్ యాదవ్ కోరారు. దీనికి జలమండలి జీఎం సునీల్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలిపారు.

# సాగర్ సిమెంట్స్ సో అండ్ రీప్ చారా ఒప్పందంతో సిమెంట్ రంగంలో హరిత మార్పు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన వాతావరణ సాంకేతిక సంస్థ సో అండ్ రీప్ చారా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ మధ్య పదేళ్ల కాల పరిమితితో ఆఫ్‌టేక్ ఒప్పందం కుదిరింది. తెలంగాణ రాష్ట్రం మట్టం పల్లి ప్రాంతంలోని సాగర్ సిమెంట్స్ కర్మాగారంలో సమగ్ర బయోచార్ మరియు గ్యాసిఫికేషన్ యూనిట్లను ఏర్పాటు చేసి, సిమెంట్ తయారీ ప్రక్రియలో కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యంగా సంస్థలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉత్పత్తి అయ్యే సింగ్యాస్‌ను ప్రత్యామ్నాయ ఇంధనంగా సాగర్ సిమెంట్స్ వినియోగించనుండగా, తయారయ్యే బయోచార్‌ను రైతులకు ఎరువుగా అందించనున్నారు. దీని వల్ల బొగ్గు వంటి జీవ ఇంధనాల వినియోగం తగ్గి, సిమెంట్ తయారీలో వాతావరణానికి హానికరమైన వాయు ఉద్గారాలు గణనీయంగా తగ్గనున్నాయని సంస్థలు తెలిపాయి. పరిశ్రమ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ భాగస్వామ్యం దోహదపడనుంది. పత్తి పంట అవశేషాలు వంటి వ్యవసాయ వ్యర్థాలను వినియోగించడం ద్వారా పొలాల్లో అవశేషాలను కాల్చే పద్ధతి తగ్గి, గాలి కాలుష్యం నియంత్రణకు తోడ్పడనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సంవత్సరానికి సుమారు ఆరు వేల టన్నుల మేర కార్బన్ ఉద్గారాలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఒకే ప్రదేశంలో నాలుగు యూనిట్లు ఏర్పాటు చేస్తే ఈ సామర్థ్యం ఇరవై ఐదు వేల టన్నుల వరకు పెరగవచ్చని, భవిష్యత్తులో ఇదే విధానాన్ని సాగర్ సిమెంట్స్‌కు చెందిన ఇతర కర్మాగారాల్లోనూ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సో అండ్ రీప్ చారా సంస్థ వ్యవస్థాపకుడు సూరజ్ తేజ మాట్లాడుతూ, బయోమాస్ ఆధారిత సింగ్యాస్ వినియోగం ద్వారా సిమెంట్ పరిశ్రమలో కార్బన్ ఉద్గారాల తగ్గింపుతో పాటు స్థానిక రైతులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతున్నాయని అన్నారు. సాగర్ సిమెంట్స్ సంయుక్త నిర్వహణాధికారి ఎస్. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం తమ సంస్థ నెట్ జీరో లక్ష్యాల దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అంకూర్ సైంటిఫిక్, జర్మనీకి చెందిన క్యులా టెక్, ప్యూరో ఎర్త్ సంస్థలతో పాటు స్థానిక రైతులు కీలక భాగస్వాములుగా ఉన్నారని సంస్థలు వెల్లడించాయి.

## మైనంపల్లి హన్మంతరావు సహకారంతోనే మౌలాలి అభివృద్ధి : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతోనే మౌలాలిలో అభివృద్ధి పను లు శరవేగంగా పూర్తవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మౌలాలి 186 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ స్పష్టం చేశారు. గాయత్రీనగర్, హనుమాన్ టెంపుల్ వద్ద రోడ్డు పనులను బుధవారం ఆయన, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాయత్రి నగర్, హనుమాన్ టెంపుల్ వద్ద రోడ్డు సమ స్యలను గతంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానికులు,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివా సానికి వెళ్లి ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరి గిందన్నారు. ప్రజల ఇబ్బందులను తెలుసు కున్న ఆయన, వెంటనే సంబంధిత అధికారు లతో మాట్లాడగా, రోడ్డు పనులకు తక్షణమే నిధులు మంజూరైనాయని చెప్పారు. నేడు ఈ పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకు లు దేవసహాయం, హమీద్ భాయ్, ఫారుక్, మంద భాస్క ర్, రాజేందర్, రోహిత్ రెడ్డి, చుం కు శ్రీనివాస్, వెంకన్న, నర్సింగ్ రావు, నాగార్జు న నాయుడు, నాని, మహిళా నాయకురాలు మైముదా, సంగీత, భాగ్యరాణి, యూత్ కాంగ్రెస్ లక్ష్మణ్, శివ, నర్సింగ్, నాని ,విజయ్, కాలనీవాసులు మల్లికార్జున్ యాదవ్, నర సింహచారి, మాధవ్, ఎం.శ్రీనివాస్, సుదర్శన్ చారి, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛన్లను పెంచాలి!

ముషీరాబాద్,మేజర్న్యూస్ : 'డీఎస్డీ' డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్-తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు(ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్‌లో). వల్లభనేని ప్రసాద్(అధ్యక్షులు), భారతి (ప్రధాన కార్యదర్శి), కాటమోని వెంకటేశ్‌గౌడ్ (ఉపాధ్యక్షుడు) ఈ ధర్నాను సమన్వయం చేసారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన చేయూత పింఛన్లు వృద్ధులకు దివ్యాం గులకు 4వేల నుండి 6వేలకు పెంచాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యోగనోటిఫికేషన్లు విడుదల చేయాలని వారు కోరారు. వివిధ రంగాల స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాధికారసాధనకు అవకాశం కల్పించాలని కోరారు.

## భారత్‌లో అంతర్గత జలమార్గాల తదుపరి వృద్ధి దశకు ఐడబ్ల్యూడీసీ మూడవ దశ

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో అంతర్గత జల రవాణా రంగంలో సాధించిన పురోగతిని సమీక్షించి, భవిష్యత్ దిశను నిర్దేశించేందుకు అంతర్గత జలమార్గాల అభివృద్ధి మండలి మూడో సమావేశం జనవరి 23న కేరళ రాష్ట్రం కొచ్చిలో జరగనుంది. ఈ సమావేశానికి కేంద్ర పోర్టులు, నౌకాయానం మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధ్యక్షత వహించనుండగా, కేంద్ర సహాయ మంత్రి శాంతను ఠాకూర్‌తో పాటు పలు రాష్ట్రాల మంత్రులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అంతర్గత జల రవాణా అభివృద్ధికి తోడ్పడే కొత్త కార్యక్రమాలను కేంద్ర మంత్రి ప్రారంభించనున్నారు. కేంద్రం రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు రాష్ట్ర మద్దతు ఒప్పందాలు కుదరనున్నాయి. పట్టణ జల రవాణా వ్యవస్థ బలోపేతం, సరుకు మరియు ప్రయాణికుల రవాణా సామర్థ్యాల పెంపు, పర్యావరణహిత నౌకల వినియోగం, నదీ పర్యటన అభివృద్ధి, సాంకేతికత ఆధారిత సుస్థిర విధానాల అమలు వంటి అంశాలు ఈ సమావేశ అజెండాలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా విస్తృతమైన అంతర్గత జలమార్గాల నెట్‌వర్క్ భారత్‌కు ఉంది. ప్రస్తుతం 111 జాతీయ జలమార్గాల్లో 32 మార్గాలు రవాణా సేవలకు వినియోగంలో ఉన్నాయి. ఈ మార్గాల ద్వారా ఏటా భారీగా సరుకు రవాణా జరుగుతూ, రహదారి మరియు రైలు మార్గాలపై భారం తగ్గుతోంది. ఇంధన పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఈ రవాణా విధానం దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. తెలంగాణలో జాతీయ జలమార్గం నాలుగుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గోదావరి నదిలో అంతర్గత జల రవాణా బలోపేతానికి చర్యలు కొనసాగుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ పరిసర ప్రాంతాల్లో నావిగేషన్ సదుపాయాల మెరుగుదల పనులు జరుగుతున్నాయి. కొచ్చిలో జరగనున్న ఈ సమావేశంలో తెలంగాణలో చేపడుతున్న ప్రాజెక్టులపై ప్రత్యేకంగా చర్చించనుండగా, దేశంలో అంతర్గత జలమార్గాల భవిష్యత్ వృద్ధికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు.


## నిరుపేద పిల్లలకు అల్పాహారం అందజేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి






వనస్థలిపురం,మేజర్న్యూస్ః బాలివుడ్ నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ పుట్టి రోజును పురస్కరించుకొని కృష్ణ గోపాల్ సేవా సమితి వారి సహకారంతో బుధవారం నిరుపేద పిల్లలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మనం చాలా మంచి కళాకారుడుని కోల్పోయామని, దేవుడు అతని ఆత్మకు శాంతి ని ప్రసాదించాలన్నారు. పుట్టిన రోజులు, ఇతర వేడుకల సందర్భంగా పేదలు, అనాధలకు అన్నదానాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి సచిన్ అగర్వాల్, ఇసి సభ్యులు సంజయ్ ధన్నావత్, సునీల్ దారాడే, సునీల్ దవాలే పాల్గొన్నారు.

## కార్మికులను పర్మినెంట్ చేయాలని మేనేజర్ రమేష్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ, మున్సిపల్లో పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసు రత్నం మాట్లాడుతూ కొత్తగా జీహెచ్ఎంసీలో విలీనం అయిన మున్సిపల్ కార్మికులకు జీహెచ్ఎంసీలో ఇచ్చే వేతనాలు ఇవ్వాలని, అలాగే కార్మికులకు వచ్చే బెనిఫిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన లేదా రిటైర్ అయినా కార్మికల స్థానాలలో వారి వారసులను భర్తీ చేయాలన్నారు. మరణించిన కార్మికుల దహన సంస్కార ఖర్చుకు రూ.30,000 ఇవ్వాలని వారు కోరారు. అలాగే కార్మికుల ఆరోగ్యం ప్రతి మూడు నెలలకు ఒక సారి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. పై డిమైండులు వెంటనే పరిష్కరించాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాద్ రావు, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశీ యాదయ్య, రాములు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం




జీడిమెట్ల మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దాత కొమరవోలు చిద్విలాస్ సహకారంతో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థినికి బనావత్ జయశ్రీకి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరవోలు చిత్విలాస్ తండ్రి కొమరోలు కాంతారావు జ్ఞాపకార్థంగా ఒక పేద వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం చేసినందుకు ధన్యవా దాలు తెలిపారు. తొర్రూర్ మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బనావత్ నెహ్రూ, విజయాల కుమార్తె బనావత్ జయశ్రీ ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీలో చదివి నీటిలో 374 మార్కులు సాధించి, మహావీర మెడికల్ కాలేజ్, వికారాబాద్ సీటు సాధించిందన్నారు. తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ కుమార్తె ఉన్నత చదువుల చదివించ డానికి ఇబ్బందిపడుతున్న కుటుంబానికి ఆసరాగా నిలబడి దాత కొమరవోలు చిద్విలాస్ సహకారంతో రూ.10,000 ఆర్థిక అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, శంకర్ గోవింద్, వెంకన్న, భాస్కర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRINCIPALJUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR**
OS.No.736 of 2025
BETWEEN:
MR.BOJANA SRISAILAM AND ANOTHER . . . PLAINTIFFS
AND
The TAHSILDAR, RAJENDRANAGAR & ANR ...DEFENDANTS
To,
ALL CONCERNED,
Whereas the above namedPlaintiffs filedSuit for legal heirs of lateBOJANA VENKATAIAH AND Late BOJANA SAROJANA on the file of the Hon'ble Principal Junior Civil Judge, At:Rajendranagarand the same standsposted to04-02-2026 at 10:30 AM for appearance before Hon'ble Principal Junior Civil judge, at Rajendranagar. Anyone who are the legal heirs of late BOJANA VENKATAIAH AND Late BOJANA SAROJANAare hereby directed by the Hon'ble Court to appear either in person or through pleader with instructions if any on the said date and time mentioned above. Failing which the case will be heard and determine ex-parte.
//BY ORDER OF THE HON'BLE PRINCIPALJUNIOR CIVILJUDGE AT: RAJENDRANAGAR//,
**MOHAMMED NAWAZ**
**HARISH.U**
**THAKUR VARUN SINGH**
Advocates & Associates,
office at # office at Shop No. 20-51, Beside Med PlusMedical, Pillar No. 12, Beside Airport BawarchiHotel , Shamshabad-501218.

# కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గద్దె విజయ్‌నేత

▶▶ విజయ్‌నేత సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు హర్షణీయమన్న అశోక్‌కుమార్‌గౌడ్ ▶▶ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ర్యాలీ, దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలను కొనియాడిన కందికంటి ▶▶ అశోక్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించిన గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలుగుదేశం పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ కందిగంటి అశోక్‌కుమార్‌గౌడ్‌ను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దివంగత నేత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ లలో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలను గుర్తు చేస్తు కొనియాడారు. సామాజిక కార్యకర్తగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకుడుగా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న విజయ్‌నేత నేత సేవలు హర్షణీయమని ఈ సందర్బంగా కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ఆరాట పడిన దివంగత నేత నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి నేటికి తెలంగాణలో ఆదరణ తగ్గ లేదని, రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ బలోపేతం కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు ప్రకాష్, ఉప్పల్ టీడీపి సీనియర్ నాయకులు ప్రవీణ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతరను జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతరను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై కొలువున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 55వ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి నుంచి మూడు రోజుల పాటు అద్వితీయంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడంతో పాటు స్వామివారి కృపాకటాక్షాలు పొందాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 23న నిర్వహించనున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్,



దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్‌లో పిల్లలను భాగస్వాములను చేయాలి : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాతలుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, స్వచ్ఛభారత్ లో పిల్లలను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఐటిసి లిమిటెడ్ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రీసైక్లింగ్ ఛాంపియన్లకు ఐటిసి వావ్ పురస్కారాలను ప్రధానోత్సవ సభ రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిష్ణుదేవ్ వర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణ విషయంలో ఒక స్పష్టత ఉండేలా కార్యక్రమాలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తరగతి గదిలో పాఠాలు మాత్రమే కాదు ప్రపంచాన్ని కూడా పరిచయం చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

విద్యార్థులను విద్యాసంస్థలను భాగస్వామ్యం చేయడం వలన చిన్న వయసు నుంచి పర్యావరణ బాధ్యత సుస్థిర సంస్కృతి పెంపొందుతాయన్నారు . అనంతరం రీసైక్లింగ్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి లిమిటెడ్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ పొన్నూరు రాజేష్ వైస్ ప్రెసిడెంట్ సిబ్ శంకర్ బందోపాధ్యాయ, డీజీఎం ఎస్ ఎన్ ఉమాకాంత్, మోడ్రన్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామిశెట్టి మురళి, ప్రాజెక్ట్ మేనేజర్ సుధా తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో అన్ని విధాలా తోడు ఉంటా : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హామీ

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి :కాలనీ అభివృద్ధిలో అన్ని విధాలా తోడు ఉంటానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని, చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మర్యాద కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి,ఫణిగిరి కాలనీ కూసగుండ్ల లక్ష్మీ నరసింహ స్వామి గుడి చైర్మన్ కృష్ణారెడ్డి, విశ్వప్రేమ్, కాలనీ సభ్యులు నరేందర్ రెడ్డి, నూతన కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు శ్రీగంధం సుబ్బారావు, జనరల్ సెక్రటరీ జగ్ భూషణ్ సింగ్,కోశాధికారి రవి కుమార్, ఆర్గనైసింగ్ సెక్రటరీ జగన్ ,నర్సింహ రావు, నర్సింహారెడ్డి, ఓం కిరణ్, నర్సింహ



,కార్యనిర్వహకులు శ్రీనివాస్, రాములు, విజయ్, నరేందర్, అశోక్ ,గోవర్ధన్ ,రాకేష్, శ్రవణ్,గణేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ నారాయణ కాలేజీలో రోడ్డు భద్రతపై అవగాహన







హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మన సిలిగురం ఏసిపి, హయత్ నగర్ హౌస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కోహెడ నారాయణ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి.కాశిరెడ్డి వనస్థలిపురం ట్రాఫిక్ సి ఐ..శ్రీనివాస్ రెడ్డి హయత్ నగర్ సి ఐ. నాగరాజు గౌడ్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఎస్సై వెంకట్ రెడ్డి. ఎస్సై కృష్ణ. కాలేజీ ప్రిన్సిపల్ టీచర్లు. విద్యార్థు పాల్గొన్నారు

# కుంట్లూర్‌లో ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం







హయత్ నగర్, మేజర్ న్యూస్: భువనగిరి పార్లిమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుంట్లూర్ గ్రామంలో బుధవారం ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప గ్రామాలలో క్రీడా పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా క్రికెట్ పోటీ కుంట్లూర్ క్రికెట్ గ్రౌండ్‌లో, కబడ్డీ పోటీ తారామతి పేట గ్రామంలో, ఖో-ఖో పోటీ కోహెడ జెడ్పీహెచ్ఎస్ గ్రౌండ్‌లో, వాలీబాల్ పోటీ గురుకుల్ విద్యాపీఠ్, ఇబ్రహీంపట్నంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇలాంటి క్రీడా మహోత్సవా గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిపునిచ్చారు. ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, ఇతర నాయకు పాల్గొన్నారు.


# చెవి, ముక్కు, గొంతు ఉచిత వైద్య శిబిరం

అల్లాపూర్, మేజర్ న్యూస్ : గౌడ్ రమేష్ చెవి, ముక్కు, గొంతు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రమేష్ గౌడ్ తెలిపారు. గురువారం 22వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సఫ్దార్ నగర్ చౌరస్తా, బస్తీ అధ్యక్షుడు హమీద్ ఆఫీసులో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రమేష్ తెలిపారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని గౌడ రమేష్ తెలిపారు.



# జలమండలిలో 26 మంది మేనేజర్లకు డీజీఎంగా పదోన్నతి







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిలోని పలు విభాగాల పరిధిలో మేనేజర్ లుగా పనిచేస్తున్న 26 మందికి డీజీఎంలుగా పదోన్నతి కల్పించారు. వీరికి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తో పాటు ఈడీ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎండీ మాట్లాడుతూ.. పదోన్నతులు పొందిన వారంతా.. బోర్డుకు ఎలాంటి మచ్చ రాకుండా పని చేయాలని సూచించారు. ప్రమోషన్లు పొందిన వారు ప్రజలకు మంచి సేవలందించి, బోర్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, పీఅండ్ఏ సీజీఎం సురేష్, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# సర్కిల్ కార్యాలయం ప్రారంభం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులు స్నేహపూర్వక వాతావరణంలో ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, బీఆర్ఎస్నేత ముఠాజైసింహ, కార్పొరేటర్లు , అన్ని పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్వరలో కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభిస్తా : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తానని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన, అధికారులతో కలిసి బీజేఆర్ నగర్ లో పర్యటించి స్థానికులను కలిసి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమ కాల నీలో ఓ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జరిగింది కార్పొరేటర్ మాట్లాడుతూ...ఈ సమస్య తన దృష్టిలో ఉందని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిం చానని చెప్పారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభిస్తానని కార్పొరేటర్ ప్రకటించడంతో, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మీరు విన్నవించిన డ్రైనేజీ, రోడ్డు సమస్య లను కూడా సాధ్య మైనంత త్వరగా పరిష్క రిస్తానని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ స్థానికు లకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ దివ్యజ్యోతి,వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, కిషోర్,అశోక్, రంగమ్మ, డప్పు సాయి, సలీం, అక్తర్, సంతోష్, రాజు, నాగరాజు, నరేష్, సాయిసుందర్, బాబురా వు, విష్ణు, నర్సింగ్ రావు, శ్రీనివాస్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడ్ మెట్ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్‌మెట్ డివిజన్ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె, డివిజన్ పరిధిలోని జె.జె. నగర్ రోడ్ నెం.6లో రూ.18 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న రోడ్డు పనులను ప్రారం భించారు. అనంతరం జె.జె. నగర్ మెయిన్ రోడ్ నుంచి సైనిక్‌పురి మెయిన్ రోడ్ వరకు రూ.1.18 కోట్ల వ్యయంతో ఆర్‌సీసీ (వర్షపు నీటి నిల్వ నివారణ కాలువ) డ్రైనేజీ లైన్ పనులను ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి యేటా వర్షాకాలంలో ఈ మెయిన్ రోడ్ వరద, డ్రైనేజీ నీటి ప్రవా హంతో పూర్తిగా బ్లాక్ అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని, ఈ సమస్యను గుర్తించిన తాను, వర్షపు నీటి కాలువ పనుల కోసం గతంలోనే జీహెచ్ ఎంసీకి ప్రతిపా దనలు పంపగా నిధులు మంజూరైనాయని చెప్పారు. నేడు తన చేతులు మీదుగా ఈ పనులు ప్రారంభం కావడంతో కాలనీలు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, రమేష్ గౌడ్, సత్యనారాయణ, శర్మ, పరాస్ జైన్, రాజి రెడ్డి, రఘురాంరెడ్డి, మోహన్, శ్యామ్, దినేష్, నాగరాజు, అకారం సాయి, అగర్వాల్, నవీన్, శాంతారావు, ధనలక్ష్మి, ప్రమీల, ఇంద్రమ్మ, పద్మజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. రెండు రోజుల క్రితం కావలి సంజీవ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి కోరడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి రూ. 2.50 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం కూన శ్రీశైలం గౌడ్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, నర్సింగరావు, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, దుగ్యాల ప్రసాద్, ఉలిపిశ్యాం, గుమస్తా మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ హాస్టల్లో గౌడ ఐక్య సాధన సమితి కాలమాని ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారా యణగూడ లోని గౌడ హాస్టల్లో గౌడ ఐక్య సాధన సమితి నూతన ఏడాది క్యాలెండర్ ను గౌడ నేతలు ఆవిష్కరించారు. గౌడ హాస్టల్ చైర్మన్ మోతే చక్రవర్తి గౌడ్ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. ఐక్యమత్యంతో గౌడ సంఘాల నేతలు జాతి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, హాస్టల్ జనరల్ సెక్రెటరీ కె ప్రతాప్ లింగం గౌడ్, అడ్మిషన్ కమిటీ మెంబర్ రామన్, సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల నిర్మాణం ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది : మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆలయాల నిర్మాణం మనసుకు ప్రశాంతతను, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాగిల్లపూర్ లోని శ్రీ శివ సాయి దేవాలయం నిర్మాణానికై ఆలయ కమిటీ సభ్యులు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను నిరంతరం కాపాడుకోవాలని, దేవాలయాల అభివృద్ధిలో నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాండు, కుమార్, శ్రీను, నర్సింహా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్‌లో అధునాతన రోబోటిక్-అసిస్టెడ్ ఆర్థోపెడిక్ సర్జరీ మెషిన్ ప్రారంభం - పోలీస్ కమిషనర్ వి సీ సజనార్

### హిప్, మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల్లో అధిక ఖచ్చితత్వం, వేగవంతంగా కోలుకొనే అవకాశం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: ఆర్థోపెడిక్ చికిత్స రంగంలో మరో కీలక అడుగు వేసింది. ఆధునిక రోబోటిక్–అసిస్టెడ్ ఆర్థోపెడిక్ సర్జరీ సౌకర్యాన్ని ప్రారంభిస్తూ, ఖచ్చితత్వం ఆధారిత, రోగి కేంద్రిత సంయుక్త మార్పిడి (జాయింట్ రీప్లేస్‌మెంట్) చికిత్సలను మరింత బలోపేతం చేసింది. ఈ అత్యాధునిక సౌకర్యాన్ని వి.సి. సజ్జనార్ గారు, డాక్టర్ అనిల్ కృష్ణ – మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఛైర్మన్ ? మేనేజింగ్ డైరెక్టర్, డా. ఉదయ్ కృష్ణ మైనేని, సీనియర్ కన్సల్టెంట్, హెచ్‌ఓడీ ? చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ హరి కృష్ణ, హాస్పిటల్ ఉన్నతాధికారులు, వైద్య నిపుణుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సతీష్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డెగ్లూర్కర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ,"ఆధునిక రోబోటిక్ టెక్నాలజీని వైద్య సేవల్లో సమీకరించడం అనేది నేటి ఆరోగ్యరంగం తీసుకుంటున్న దిశకు నిదర్శనం. ఇది అధిక ఖచ్చితత్వం, భద్రత మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను రోగులకు అందిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు వైద్య సేవల ప్రమాణాలను మరింత పెంచుతాయి" అని అన్నారు.

మెడికవర్ హాస్పిటల్స్‌లో ప్రవేశపెట్టిన ఈ రోబోటిక్ ప్లాట్‌ఫాం, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఆర్థోపెడిక్ కేంద్రాల్లో వినియోగిస్తున్న స్ట్రైకర్ సంస్థకు చెందిన మాకో () రోబోటిక్ సిస్టమ్ వంటి గ్లోబల్‌గా గుర్తింపు పొందిన సాంకేతికతపై ఆధారపడి ఉంది. ఈ వ్యవస్థ ద్వారా శస్త్రచికిత్సకు ముందస్తు ప్రణాళికను, శస్త్రచికిత్స సమయంలో తక్షణ మార్గదర్శకంతో అనుసంధానం చేసి, ప్రతి రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా శస్త్రచికిత్సను నిర్వహించవచ్చు. ఇది ముఖ్యంగా హిప్ రీప్లేస్‌మెంట్, పార్టియల్ నీ రీప్లేస్‌మెంట్ మరియు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సాంకేతికత వైద్య ప్రాముఖ్యతను వివరిస్తూ, డా. ఉదయ్ కృష్ణ మైనేని, సీనియర్ కన్సల్టెంట్, హెచ్‌ఓడీ చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ,"రోబోటిక్ సహకారంతో ఇంప్లాంట్ స్థానం మరియు అలైన్‌మెంట్‌లో అత్యున్నత ఖచ్చితత్వం సాధ్యమవుతుంది. ఇది సంక్లిష్ట జాయింట్ మార్పిడి శస్త్రచికిత్సల్లో దీర్ఘకాల ఫలితాలకు కీలకం. తక్కువ మృదు కణజాల నష్టం కలిగే మినిమల్లి ఇన్వేసివ్ విధానాలకు ఇది దోహదపడుతుంది, తద్వారా రోగులు త్వరగా కోలుకుంటారు" అని తెలిపారు."ఈ టెక్నాలజీ సర్జన్ నైపుణ్యానికి పొడిగింపులా పనిచేస్తుంది. సరైన రోగుల ఎంపికలో, భద్రతను రాజీ పడకుండా, త్వరితగతిన నడవగలగడం మరియు కొన్ని సందర్భాల్లో అదే రోజు డిశ్చార్జ్ కూడా సాధ్యమవుతుంది" అని అన్నారు.

అనంతరం డాక్టర్ అనిల్ కృష్ణ ఛైర్మన్ ? మ్యానేజింగ్ డైరెక్టర్ – మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా మాట్లాడుతూ, "మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక సాంకేతికతను అనుభవజ్ఞులైన వైద్య బృందాలతో సమన్వయం చేయడమే మా ప్రధాన లక్ష్యం. రోబోటిక్–అసిస్టెడ్ ఆర్థోపెడిక్ సర్జరీ ప్రవేశపెట్టడం ద్వారా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన చికిత్సలను దేశీయంగా అందించగలుగుతున్నాం. ఇది రోగుల అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఫలితాలపై దృష్టి పెట్టిన వైద్య సేవలకు మా నిబద్ధతను చాటుతుంది" అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో రోబోటిక్–అసిస్టెడ్ ఆర్థోపెడిక్ సర్జరీ ప్రారంభం, ఆధునిక సాంకేతికత, ప్రమాణీకృత వైద్య విధానాలు మరియు సమగ్ర రిహాబిలిటేషన్ మార్గదర్శకాలతో కూడిన మెడికవర్ గ్రూప్ విస్తృత దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ చర్యతో, మెడికవర్ హాస్పిటల్స్ నాణ్యమైన ఆర్థోపెడిక్ చికిత్సలకు విశ్వసనీయ గమ్యస్థానంగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.

## బి.జె.పి. పార్టీ జాతీయ అధ్యక్షులుగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్‌ను సత్కరించిన బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. పార్టీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ నూతనంగా న్యూఢిల్లీలోని బి.జె.పి. పార్టీ కేంద్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో నగరానికి చెందిన బి.జె.పి. జాతీయ కౌన్సిల్ సభ్యురాలు అయిన బండారి రాధిక ప్రత్యేకంగా నూతనంగా పార్టీ జాతీయ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ బి.జె.పి. పార్టీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ పదవీ బాధ్యతలు స్వీకరించడం ఎంతో అభినందనీయమని,నితిన్ నబిన్ సారధ్యంలో బి.జె.పి. పార్టీ దేశ మంతటా మరింత బలోపేతం చేయడం తథ్యమని,రాబోవు ఏన్నికల్లోకూడా బి.జె.పి. మరిన్ని రాష్ట్రాల్లో బి.జె.పి. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె జోస్యం పలికారు.


## నితిన్ నబిన్‌ను సన్మానించిన గీతా మూర్తి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : బీజేపీ జాతీయ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన నితిన్ నబిన్ ను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి మర్యాద పూర్వకంగా ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ రచించిన ఆంగ్ల సనాతన ధర్మం పుస్తకాన్ని నితిన్ నబిన్ కు బహుకరించారు.కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సనాతన ధర్మం గురించి ఎల్ల వేళలా ప్రపంచం అంతటా చాటి చెప్పాలని గీతా మూర్తి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను కోరారు.

## ఘనంగా సబిహాబేగం పుట్టిన రోజు వేడుకలు




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం పుట్టిన రోజు వేడుకలు గాయత్రీనగర్‌లోని చంద్ర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ బాలాజీనగర్ మాజీ కార్పొరేటర్ బాబూరావు హాజరయ్యారు. అలాగే డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సబియా గౌసుద్దీన్ మాట్లాడుతూ డివిజన్ నాయకులు, కార్యకర్తలు అందరూ ఎంతగానో ఆదరిస్తూ, అండగా నిలుస్తున్నందుకు తాను ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. అలాగే ఎప్పుడూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, పిల్లి తిరుపతి, జాహెద్ షరీఫ్ బాబా, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మాదాపూర్ పీఎస్ పరిధిలో అరైవ్ - అలైవ్




మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ భద్రత మాసోత్సవాలు భాగంగా ఈరోజు "అరైవ్‌అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు.మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డుపై ప్రయాణించే పౌరులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతీ పౌరుడు ట్రాఫిక్ నియమాలు తుచా తప్పకుండా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు.ప్రతీఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు.సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. అలాగే హెల్మెట్ ధరించినా దాని బెల్ట్‌ను సరిగా పెట్టుకోకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్ స్పెక్టర్ కృష్ణ మోహన్, మాదాపూర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులు...

### జనప్రియ 5 ఫేస్ కాలనీ సభ్యులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ 5 ఫేస్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10,00,000/- పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా నిర్మాణానికి గాను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి ప్రతిపాదన పత్రాలను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం మంజూరి ప్రతిపాదన పత్రాలు సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ సమక్షంలో జనప్రియ 5 ఫేస్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధిలో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయాలనీ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరు అయిన వెంటనే నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. హాఫీజ్ పేట్ డివిజన్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనప్రియ 5 ఫేస్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన నగర క్రైమ్ బ్రాంచ్ ఈ.ఓ.డబ్ల్యు. వింగ్ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనరేట్‌లోని నగర క్రైమ్ బ్రాంచ్ ఈ.ఓ.డబ్ల్యు. (ఎస్.ఐ.సి.)ఛాంబర్‌లో ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాల పక్షాన నిలబడమేగాక, బి.సి.ల కుల వృత్తులపై,కుల వృత్తులవారు ఏదుర్కొంటున్న సమస్యలపై సూర్య దిన పత్రికలో పుంఖానుపుంఖాలుగా కథనాలు ప్రచురించి,బి.సి.కుల వృత్తుల వారికి అండగా నిలిచింది సూర్య దినపత్రిక అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్య సిటీ స్టాఫ్ రిపోర్టర్ జి. శ్రీనివాస్‌జీ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యం చేరాలంటే రోడ్డు భద్రతే ప్రధాన లక్ష్యం: సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ




ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ, మానసిక ఆందోళనలకు దూరంగా ఏకాగ్రతతో వాహనాలు నడిపినప్పుడే ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాన్ని చేరగలుగుతారని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ, నాగోల్ రవాణా శాఖ అధికారి అభిలాష్, వైద్యులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, గతంలో ప్రజలు వివిధ వ్యాధుల వల్ల మృతి చెందేవారని, అయితే ప్రస్తుతం అత్యధికంగా రోడ్డు ప్రమాదాలే ప్రాణాలు తీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్దలు, యువత, విద్యార్థులు మరణించడంతో ఎన్నో కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోతున్నాయని అన్నారు. ప్రధానంగా వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. క్షణిక నిర్లక్ష్యం జీవితకాల విషాదంగా మారుతుందని హెచ్చరించారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, లైసెన్స్ లేని మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇటీవల చోటుచేసుకున్న పలు ప్రమాదాలకు డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడటమే కారణమని వివరించారు. తమ కుటుంబాల్లోనూ ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా పిల్లలు, బంధువులు, స్నేహితులకు రోడ్డు భద్రత నియమాలు తెలియజేసి అవగాహన కల్పించాలని సీఐ ప్రజలకు పిలుపునిచ్చారు. బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ, తమ సంస్థలో డ్రైవర్లు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా తరచూ వైద్య పరీక్షలు నిర్వహిస్తూ భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# నామాలగుండు మెయిన్ రోడ్డును ఆనుకొని అనుమతులు లేని షటర్లు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా నియమ నిబంధనలకు విరుద్ధంగానే నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. నామాలగుండు హనుమాన్ దేవాలయం మెయిన్ రోడ్డును ఆనుకొని పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలో కమర్షియల్ షటర్‌లు నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఉన్నాధికారులు వెంటనే ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బూత్ కమిటీలే పార్టీకి బలం

**బీజేపీ జిల్లా ఇంచార్జ్ నందనం దివాకర్**




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీకి పోలింగ్ బూత్‌లే బలమని మహంకాళి జిల్లా బీజేపీ ఇంచార్జ్ నందనం దివాకర్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయిప్రసాద్ గౌడ్ అధ్యక్షతన పార్సిగుట్టలో నిర్వహించిన సమావేశానికి విచ్చేసి తెలపడం జరిగింది. బూత్ అభియాన్‌లో భాగంగా ఈ నెల రోజుల్లో డివిజన్‌లోని అన్ని పోలింగ్ బూత్ వారిగా 20 మంది సభ్యులను సభ్యులుగా చేర్చి బూత్ కమిటీని పూర్తి చేయాలని నందనం దివాకర్ అన్నారు. ఖేల్ భారత్ లో భాగంగా రేపు ఎల్బీ స్టేడియంలో జరుగు ప్రారంభోత్సవానికి డివిజన్ నుండి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నందనం దివాకర్ అన్నారు. మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ మాట్లాడుతూ డివిజన్‌లో తన హయాంలో 25 కోట్ల బడ్జెట్ తో డివిజన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయడం జరిగింది. సమావేశంలో నేతి సత్యనారాయణ, పురుషోత్తం ముదిరాజ్, దేశ బోయిన రఘు, సారధి సాగర్, భాస్కర్ గౌడ్, కృష్ణమాదిగ, కొమరయ్య, అరవింద్, ప్రమోద్, గిరి, సాయినాథ్ ముదిరాజ్, దీపక్, గంజి నవీన్, సరిత, సుశీల, ప్రభావతి, పద్మ, బొట్టు లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను ఐక్యంగా మోసగిస్తున్న మూడు పార్టీలు

- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
- మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి
- సిద్ధరామయ్య హామీని కాంగ్రెస్ అమలు చేయాలి
- బీసీల రిజర్వేషన్లపై మాట్లాడని కేసీఆర్
- పాదయాత్ర హామీలను రాహుల్ గాంధీ నిలుపుకోవాలి
- రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటున్న బిజెపి
- బీసీలపై కొనసాగుతున్న రాజకీయ వివక్ష
- మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణను మానుకోవాలి
- బస్సు యాత్రను నిర్వహిస్తాం
- బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలను రాష్ట్రంలోని మూడు పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా ఐక్యంగా మోసం చేస్తున్నాయని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్, సిద్ధరామయ్య హామీ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించడం బీసీలను మోసగించడమేనని ఆయన ఆగ్రహించారు. బుధవారం బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి బాలగోని బాలరాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీ పొలిటికల్ ఫ్రెండ్ కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, బైరి శేఖర్ , అంబాల నారాయణ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్ లతో కలిసి ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. మేనిఫెస్టోలో పెట్టిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా, పార్లమెంటులో చర్చకు పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను తీవ్ర అన్యాయానికి గురిచేసిందని ఆవేదన చెందారు. ఫామ్ హౌస్ కి పరిమితమైన కేసీఆర్ ఇటీవల అసెంబ్లీకి వచ్చి బీసీల రిజర్వేషన్లపై మాట్లాడకుండా నీళ్లపై మాట్లాడి తమను నయవంచన చేశాడని అన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టిన బిజెపి, బీసీల ద్రోహిగా మారిందని చెప్పారు. బీసీలను మోసం చేయడంలో మూడు పార్టీలు ఐక్యంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జోడోయాత్రలో జనాభాకు అనుగుణంగా ఆయా కులాలు రిజర్వేషన్లను అనుభవించాలన్న రాహుల్ గాంధీ, బీసీలకు సొంత పార్టీ చేస్తున్న ద్రోహం పై మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. జంతర్ మంతర్ ధర్నా కు హాజరు కాకపోవడం, పార్లమెంటులో బీసీ బిల్లు ను చర్చకు పెట్టకపోవడంతో రాహుల్ నైజం బహిర్గతమైందని అన్నారు. బీసీల పైన రాజకీయ వివక్షత కొనసాగుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం రాష్ట్రంలో బస్సు యాత్ర చేపట్టి బీసీలను చైతన్య పరుస్తామని అన్నారు. సర్పంచి ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికల్లో సైతం బీసీ లు అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. 27 నుంచి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో బీసీ సంఘాల ఐక్యంగా పనిచేసి బిల్లును చర్చించేలా ఢిల్లీలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. 90 శాతం ఉన్న బీసీ , ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికారం వచ్చేంతవరకు తాము పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నగేష్ గౌడ్, బిసి పొలిటికల్ ఫ్రంట్ సెక్రటరీ గోలి గిరి రజక, శేఖర్, నగేష్ ,హర్షవర్ధన్ గౌడ్, అనిల్, బసవరాజు బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# అలీ తలాబ్ చెరువు పరిశీలన

**దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువులో సెవరేజ్ నీరు కలుస్తున్న కారణంగా గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి, దోమల ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌తో కలిసి అధికారులతో చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అలీ తలాబ్ చెరువులోకి సెవరేజ్ నీరు చేరడం వల్ల గుర్రపు డెక్క విస్తరించి, దోమల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీని ప్రభావంతో పరిసర కాలనీల్లో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల ఘటనలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఈరోజు ఉదయం తొలిగంటలలోనే జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌తో కలిసి ఎంటమాలజీ, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలతో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులను వెంటబెట్టుకొని సరస్సును పరిశీలించామని తెలిపారు. చెరువులోని గుర్రపు డెక్కను వెంటనే తొలగించి, దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, శుభ్రత చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. అలాగే, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన ప్రజాజీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ ఈ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి , సూపర్వైజర్ నరసింహ వారి సిబ్బంది, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఆల్విన్ వార్డు ఇంజనీరింగ్ ఏఈ యుగంధర్ రెడ్డి,వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్,శానిటేషన్ డీఈఈ శంకర్ గణేష్,ఏఈఈ బన్సీ పటేల్,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వారి సిబ్బంది,ఇరిగేషన్ శాఖ ఏఈ సర్వేశ్,స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కొప్పిల్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీ. నవీన్ యాదవ్ బుధవారం స్థానిక జర్నలిస్ట్ కొప్పిల్ల శ్రీనివాస్‌ను పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్, ఇటీవల ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ప్రస్తుతం తన నివాసంలో ఉంటూ వైద్యుల పర్యవేక్షణలో మెడికేషన్ తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్, బుధవారం నేరుగా శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వరద నీటి నుండి శాశ్వత పరిష్కారం దిశగా వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ప్రాంతంలో కుడి కుంట చెరువు నుండి హెరిటేజ్ చౌరస్తా వరకు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో కాలనీలు వరద నీటితో ముంపుకు గురవుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.రాబోయే వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనుల వేగం పెంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. భవిష్యత్తులో వరద సమస్య మళ్లీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఈ వరద నీటి కాలువ నిర్మాణం ద్వారా ప్రజలకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్‌తో పాటు స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 21(సూర్య మేజర్ న్యూస్) మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో రూ.72 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని, ప్రతి కాలనీలో నాణ్యమైన రహదారులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ ఉమా మహేశ్వరి, ఏఈ సూరజ్ దేశాయ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో హై కోర్టు కాలనీ సంక్షేమ సంఘం కృషి అభినందనీయం

## హై కోర్టు కాలనీ ముఖ ద్వారం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డ





వనస్థలిపురం,మేజర్ న్యూస్ःకాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం హై కోర్టు కాలనీ సంక్షేమ సంఘం కృషి అభినందనీయమని, ఈ విధంగా ప్రతి కాలనీ రాజకీయాలకు అతీతంగా కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సీనియర్ నాయకులు నక్క వెంకటస్వామి యాదవ్ వారి కుటుంబ సభ్యులు నక్క రఘునందన్ యాదవ్ జ్ఞాపకార్థం నిర్మించిన హై కోర్టు కాలనీ ముఖ ద్వారంను కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, నక్క కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి హై కోర్టు కాలనీ జలమయం అయ్యేదని, దానికి ప్రత్యామ్నాయంగా బాక్స్ డ్రైన్స్ నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గం పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ ద్వారం దాత నక్క పుణ్యవతి, నక్క వెంకటస్వామి యాదవ్, నక్క వంశీ కృష్ణ యాదవ్, నక్క ప్రసాద్ బాబు, నక్క ప్రవీణ్‌కుమార్, నక్క శ్రావణ్‌కుమార్‌యాదవ్, హై కోర్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాదం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె. మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. సూర్యప్రకాష్, కార్యనిర్వాహక కార్యదర్శి కె. మురళీకృష్ణరాజు, శ్రీ వరసిద్ది వినాయక స్వామి ఆలయ కమిటి అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు, కోశాధికారి బి. సత్య నారాయణమూర్తి, సహాయ కార్యదర్శి సి.వి.వి ప్రసాదరావు, బాలసుబ్రమణ్యం, కె.చంద్రశేఖర్‌రెడ్డి, బి సింహారెడ్డి, పి. సులోచనరాణి, ఎ.వి ప్రసాద్, ఉమా మహేశ్వర్, బి. శ్రీనివాస్‌కుమార్, మాజీ కార్పోరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్, వనస్థలిపురం తూర్పు కాలనీల జె.ఎ.సి అధ్యక్షుడు దీపావళి శ్రావణ్‌కుమార్, కార్యదర్శి గుత్తా లక్ష్మణ్‌రెడ్డి, దీపావళి శ్రీ కాంత్, ప్రదీప్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జనరల్ బజార్లో కుబేర సిల్క్స్ నూతన షో రూమ్ ప్రారంభం





సికింద్రాబాద్ మేజర్ న్యూస్: ప్రముఖ సిల్క్ శారీల బ్రాండ్ కుబేర సిల్క్స్ తన నూతన షో రూమ్ ను సికింద్రాబాద్ జనరల్ బజార్ లో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ నటి, యాంకర్ సుమ కనకాల సంస్థ వ్యవస్థాపకులు శ్యామ్ సుందర్, షాలిని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమ కనకాల మాట్లాడుతూ కుబేర సిల్క్స్ నూతన షో రూమ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కుబేర సిల్క్స్ వ్యవస్థాపకులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ గత సంవత్సరం జూలై 12న ప్రారంభమైన మా ప్రయాణానికి కష్టమర్ల నుంచి విశేష ఆదరణ లభించిందని అన్నారు. ఆరు నెలల కాలంలో మూడు బ్రాంచ్ లను ప్రారంభించడం మా నాణ్యత పై ఉన్న నమ్మకానికి దర్శనం అన్నారు. జనరల్ బజార్ లో ఈ నూతన షోరూంను మా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా పేర్కొంటున్నట్లు తెలిపారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం : డీసీపీ రంజన్ రతన్

## కూకట్‌పల్లిలో ట్రాఫిక్ అరైవ్ అలైవ్ - అవగాహన సదస్సు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని బుధవారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రజల్లో బాధ్యతాయుతమైన వాహనచలనంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ ట్రాఫిక్ (మేడ్చల్) జె. రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ, రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణ భద్రతే పోలీసు శాఖ యొక్క ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు కారణమవుతుందని, అందువల్ల వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ క్రమశిక్షణతో వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపడం నేరమని తెలిపారు. వేగ పరిమితిని అతిక్రమించకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో అడిషనల్ డీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీలు ఎస్. గిరి ప్రసాద్, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, సీఐలు తిమ్మప్ప, ప్రశాంత్, జానయ్య, శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర రావు, విద్యాసాగర్ రెడ్డి, బి. మధుసూదన్, అప్పలనాయుడు, జంగయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నాగరఖండము రెండో భాగం విడుదల!

**▶▶ వెలుగులోకి వచ్చిన 133యేళ్ళ నాటి పుస్తకం!! ▶▶ స్కాందపురాణంలో కనుమరుగైన అరుదైన కావ్యం!**




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః స్కాందపురాణంలోని విశ్వకర్మోపాఖ్యానం రెండో భాగం (రెండు ఆశ్వాసాలు) విడుదలైంది. ఇప్పటివరకు నాగరఖండము మొదటి భాగమే అందుబాటులో ఉండేది. 2023లో మొదటి భాగం అందుబాటులోకి తీసుకువచ్చింది. ద్వితీయ భాగం నేడు మన ముందుకు వచ్చింది. గుంటూరు జిల్లా మాచర్ల ప్రాంతంలోనిది పెందోట-రాజ్యం. క్రీశ 1420నాటికే పెందోట సామ్రాజ్యం ధవళేశ్వరపు రాజుల పాలనలో ఉన్నట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయి. ఇది నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయంలో అంతర్హితమైంది. విశ్వకర్మ సామాజిక వర్గంలోని 'పెందోట' రాజు-ధవళేశ్వరపు మార్కండేయ(1608, కుతుబ్షాహీ ప్రభువుల సామంతరాజు,క్రీశ1580-1611 కుతుబ్షాహీ రాజుల పాలన కాలం) 'విశ్వకర్మ ప్రశస్తి'కోసం ఓ రచన కావాలని తన ఆస్థాన జంటకవులను కోరారు. ఈ జంటకవులు సంస్కృతం నుండి 5 ఆశ్వాసాల పద్యకావ్యంగా తెలుగలోకి అనువాదం చేసారు.కానీ నేటి స్కాందపురాణంలో నాగరఖండ ప్రస్తావన లేకపోవడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుందని విశ్వకర్మ నేతలు ,పండితులు పేర్కొంటున్నారు. ఈ జంట కవులే-తురగా రాజకవి,అయ్యంకి బాలసరస్వతి .రాయవరపు పూర్ణయాచార్య(మచిలీపట్నం) ఈ సాహిత్యాన్ని సేకరించారు.మొదటిగా పూర్ణయాచార్య కృషి వల్లే 1890, 1892 లో నాగరఖండమును రెండు భాగాలుగా వెలువరించారు. వీటికి టీకా తాత్పర్యాన్ని మతుకుపల్లి కృష్ణశాస్త్రి (తెనాలి) అందించారు. తరువాత నాగరఖండము పద్యకావ్యాన్ని తెనాలికి చెందిన కొండూరు వీరరాఘవాచార్యులు 1986లో వెలువరించారు. వీరి తరువాత స్వర్ణ సుబ్రహ్మణ్యకవి(కోళ్ళపూడి, గుంటూరు జిల్లా)కావ్యమును వెలువరించేందుకు సిద్ధమై కూడా ఆ లక్ష్యం నెరవేరకుండానే తనువు చాలించారు. హైదరాబాద్ కు చెందిన డా.పెదపాటి నాగేశ్వరరావు నాగరలిపిలోనూ, సంక్షిప్తంగా ఇంగ్లీషులోనూ నాగరఖండమును ప్రచురించారు. సనాతన సాహితీ/పోకూరి కాశీపత్యావధాని సాహిత్యపీఠం- ఆధ్వర్యంలో విడుదలైన ఈ అరుదైన పుస్తకానికి సంపాదకత్వం వహించిన వారు వీరే-ఎర్రోజు లక్ష్మణాచార్యులు, గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు,డా.కొల్లోజు కనకాచార్యులు, పులుకూరి చ ంద్రప్రకాశరావు, కొండపి శ్రీ వెంకట గణేష్బాబు.విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం పూర్వ సభాపతి డా.రాపాక ఏకాంబరాచార్యుల ప్రోత్సాహంతో ఈ పుస్తక యజ్ఞాన్ని పూర్తి చేసినట్లు సంపాదకులు పేర్కొన్నారు. 133యేళ్ళనాటి పుస్తకాన్ని సాహిత్యానికి అందించే కృషి సఫలం అయ్యిందన్నారు(ఆగస్టు 2025). పెద్దోజు నాగేశ్వరరావు (కూకట్పల్లి)నాగరఖండము ప్రాచీన గ్రంథం రెండో భాగాన్ని సంపాదకులకు అందించారని తెలిపారు. విశ్వబ్రాహ్మణుల అస్తిత్వాన్ని నిరూపించిన గ్రంథంగా నాగరఖండము విశిష్టప్రశస్తిని పొందింది.కొన్ని వందల ,వేల సంవత్సరాల చరిత్ర,సాహిత్యం, సంస్కృతి,నాగరికత,కళలు ..ఇవన్నీ మానవాళి అస్తిత్వాన్ని, వ్యక్తిత్వాన్ని చాటిబెబుతుందనడంలో సందేహం లేదు. సుమారు 600 సంవత్సరాల కాలంలో పెందోట ధవళేశ్వరపు మార్కండేయ ప్రభువు ఆస్తాన కవులు తురగా రాజకవి,అయ్యంకి బాలసరస్వతి కవులు అందించిన సాహిత్యం(తాళపత్రగ్రంథం) ఈ నాగరఖండము!! కాలగర్భంలో కలిసిపోకుండా ఈ కావ్యాన్ని నేటి తరానికి అందించిన సాహితీవేత్తలకు అభినందనలు చెప్పకుండా ఉండలేము.మొత్తం 5 ఆశ్వాసాల్లో 3 ఆశ్వాసాల్లో విశ్వకర్మ వృత్తాంతము ఉంటుంది. విశ్వకర్మ తత్త్వము, ,మను, మయ,త్వష్ట్ర,శిల్పి,విశ్వజ్ఞుల గూర్చి,విశ్వకర్మ పంచముఖాలు, గోత్రాల వివరాలు ఉంటాయి. 4వ ఆశ్వాసములో విశ్వకర్మ భగవానుని ఆగమనం గూర్చి వివరణ ఉంటుంది. అంజనీపుత్రుడు హనుమంతుని జన్మవృత్తాంతము ఉంటుంది. 5వ ఆశ్వాసంలో శివపార్వతుల కళ్యాణం వర్ణించ బడింది. నాగరఖండము గొప్పకావ్యం. 191పేజీల నాగర ఖండము వెలువడటం గొప్పసాహిత్యవిజయంగా చెప్పవచ్చు! ఈ వివరణంతా, చరిత్రంతా ఈ గ్రంథంలో మనకు లభిస్తుంది.!!

## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

**రూ.1.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్కు అందజేసిన చేసిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నిరు పేదలకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్కు చెందిన మహాదేవప్ప అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోగా రూ.1 లక్ష 50 వేల విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ మంజూరైంది. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి కలిసి బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

## దివ్యాంగుల ఉచిత వైద్యపరీక్షలు, హెల్త్ క్యాంపునకు అనూహ్య స్పందన




హైదరాబాద్, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పరిధిలోని లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో బుధవారం దివ్యాంగులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బ్లూ ఫౌండేషన్, భారత్ వికాస్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించగా.. 100 మందికి పైగా వచ్చి వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. అసంక్రమిక వ్యాధుల నివారణయే లక్ష్యంగా డాక్టర్లు షుగర్, బీపీ, గుండె జబ్బులు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..దివ్యాంగులకు అవసరమైన ముఖ్యమైన ఆరోగ్య సేవలు వాకర్లు, చేతికర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు లాంటి సహాయ పరికరాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం గా ఈ శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా దివ్యాంగులు పాల్గొనడం గొప్ప విషయమన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ 126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపైగల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో బుధవారం మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ ముఖ్య సలహాదారులు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచంచలమైన విశ్వాసం, ధైర్యం, ధర్మనిష్ఠతో యమునికే ఎదురు నిలిచి అమరత్వాన్ని పొందిన ఆదర్శ పురుషుడు మార్కండేయడని అన్నారు. స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు బేతి గోపాల్, ఎర్వ శంకరయ్య, జనార్ధన్, దత్తాత్రేయ, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవి, రాములు, రాజు, రాము, మహేష్, దత్తు, ఎల్లయ్య, రాజకుమార్, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షణలో వీఎస్టీ కాలనీ పార్క్ సుందరీకరణ పనులు



ఉప్పల్, జనవరి 21 (సూర్య మేజర్ న్యూస్): నాచారం వీఎస్టీ కాలనీలో రూ.26 లక్షల వ్యయంతో చేపడుతున్న పార్క్ సుందరీకరణ పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ బుధవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్వరలోనే వీఎస్టీ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
అదేవిధంగా వీఎస్టీ కాలనీలో కొత్తగా రూ.48 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్లకు, రూ.16 లక్షలతో ఓపెన్ జిమ్కు, రూ.20 లక్షలతో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. అలాగే గత సంవత్సరం మంజూరైన రూ.20 లక్షల రోడ్డు పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధిపత్య సాంస్కృతికి నిరంతర పోరాటం

**ముచ్చర్ల సత్యన్న జయంతి సభలో వక్తలు**




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 :తెలంగాణ వైతాళికుడు, మాజీ మంత్రి స్వర్గీయ ముచ్చర్ల సత్యన్న (ముచ్చర్ల సత్యనారాయణ) 93వ జయంతివేడుకలు తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగంరెడ్డి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సీనియర్ ఎడిటర్ రామచంద్ర మూర్తి, సినీ డైరెక్టర్ శంకర్, మన తెలంగాణ సంపాదకుడు దేవులపల్లి అమర్, ఆచార్య జయదీర్ తిరుమలరావు, సీనియర్ జర్నలిస్ట్ కప్పర ప్రసాద్, ఉద్యమ నాయకురాలు విమలక్క తదితరులు పాల్గొని ముచ్చర్ల సత్యన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముచ్చర్ల సత్తన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంతో పాటు స్థానిక సమస్యలపై తన గళం విప్పేవారని పేర్కొన్నారు. కవిగా రచనల ద్వారా ప్రత్యేక తెలంగాణ కోసం తన దిక్కర స్వరం వినిపించారని వివరించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కీర్తించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారం మార్పిడి జరిగింది కానీ, ప్రజా తెలంగాణ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధిపత్య సాంస్కృతికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం అవసరమని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అలంకరణతో చండీ హోమంతో పూజలు నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం చైర్మన్ జూలకంటి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం బిహెచ్ఎల్ భవానిపురంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి సహిత, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గణపతికి పూజ, అమ్మవారికి అభిషేకలతో విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన, పారాయణం, గోమాత పూజ, రుద్ర సూక్త చండీ హోమము నిర్వహించి, పాటలు హారతులిచ్చి, చీర సారె కుంకుమ పసుపు సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అమ్మవారి పూజా చండీ హోమంలో పాల్గొన్న దంపతులకు కుటుంబ సభ్యులకు ఆలయ పూజారి స్వామి వారి ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచి కంటి అంజయ్య భారతమ్మ, ముక్క దేవేందర్ అనురాధ గుప్తా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ జోన్ల అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి చీర సరే కావాల్సిన పూజ సామాన్లు సామాగ్రిని అందజేశారు.

# 16 మంది ఐఏఎస్‌ల పదోన్నతి చరిత్రగా మిగిలిపోతుంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: 16 మందికి ఐఏఎస్‌లుగా పదోన్నతి చరిత్రగా మిగిలిపోతుంది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డిసీఎం, సీఎస్, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన జేఏసీ నాయకులుగ్రూపు-2లో డిప్యూటీ తహశీల్దార్లుగా ఎంపికైన 16 మందికి ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏనాడు కూడా ఏకకాలంలో 16 మందికి ఐఏఎస్ రాలేదన్నారు. ఇంత భారీ మొత్తంలో గ్రూపు 2 అధికారులకు ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం లచ్చిరెడ్డి, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 16 మందికి ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించడం అనేది ఒక చరిత్రగా మిగిలిపోనుందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఏనాడు కూడా ఒకేసారి 16 మంది ఐఏఎస్‌లుగా పదోన్నతి కల్పించిన సందర్భం లేదన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ప్రభుత్వ పెద్దల సహకారం, కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌లుగా పదోన్నతి పొందిన 16 మందికి లచ్చిరెడ్డి, ఇతర జేఏసీ నాయకులు పేరుపేరున శుభాకాంక్షలు తెలిపారు. సీఎస్ దృష్టికి ఉద్యోగుల సమస్యలు..రాష్ట్రంలోని వివిధ విభాగాలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన బిల్లులు, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. బుధవారం తెలంగాణ ఉద్యోగుల ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి విభాగాల వారీగా సమస్యలను సీఎస్‌కు వివరించారు. రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అర్హులైన తహశీల్దార్లు ఉన్నప్పటికీ వీరికి పదోన్నతి కల్పించడం లేదని గుర్తు చేశారు. వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల వివరాలను కూడా సీఎస్ దృష్టకి తేవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి మరియు రెండవ త్రైమాసికాల కోసం తహసీల్దార్లకు నెలకు రూ.33,000/- చొప్పున అద్దె వాహనాల ఖర్చులను మంజూరు చేసిందన్నారు. దాని ప్రకారం తహసీల్దార్లు ట్రెజరీలు మరియు పే అండ్ అకౌంట్స్ కార్యాలయాలలో బిల్లులు సమర్పించినప్పటికీ క్లెయిమ్ కాలానికి సంబంధించి ప్రభుత్వం నుండి కొనసాగింపు ఉత్తర్వులు అవసరమని పేర్కొంటూ ఆ బిల్లులను తిరస్కరించారని గుర్తు చేశారు. సీసీఎల్ఏ, తహసీల్దార్లు ప్రైవేట్‌గా అద్దెకు తీసుకుంటున్న వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి తహసీల్దార్లకు కేటాయించిన అద్దె వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరారు.సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫ్యామిలీ పెన్షన్ ఉద్యోగి మరణించిన తేది నుండి మంజూరు చేయాలని కోరారు. ఇదే కాకుండా సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ సకాలంలో చెల్లించాలని, కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్‌ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14% కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. కానీ, నేటికి వారి ప్రొబిషన్ డిక్లరేషన్ చేయకపోగా, ఇంక్రిమెంట్ కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే వీరి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు.అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు సీఎస్ సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఛైర్మన్ లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు ఎస్.రాములు, రమేష్ పాక, దర్శన్‌గౌడ్, రజిని, సమ్మయ్య, తదితరులు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం కొరకు భూమి పూజ



షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో షాబాద్ మండల తహసిల్దార్ ఎండి అన్వర్ ఆధ్వర్యంలో అమెజాన్ సహకారంతో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి బిల్డింగ్ కొరకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ... గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అమెజాన్ వారు సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే మున్ముందు కూడ గ్రామాల అభివృద్ధిలో అమెజాన్ వారు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ ప్రతినిధి తాతాజీ, గ్రామ సర్పంచ్ రాజ సులోచన, వార్డు సభ్యులు, దేవేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ సీఎం కప్ టోర్నమెంట్

**-ఈనెల 22 నుండి ప్రారంభం -గ్రామస్థాయి క్రీడాకారులకు సువర్ణ అవకాశం**

షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రెండవ సీఎం కప్ టోర్నమెంట్‌ను ఈ నెల 22వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జి.అశోక్,ఉప సర్పంచ్ రాహుల్,పంచాయతీ సెక్రటరీ రాధాకృష్ణ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గ్రామంలోని క్రీడాకారులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. పోటీల్లో అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, యోగ వంటి క్రీడా విభాగాలు ఉంటాయని వెల్లడించారు. గ్రామస్థాయి పోటీల ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేసి, ఈ నెల 28వ తేదీన జరిగే మండల స్థాయి సీఎం కప్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు 22వ తేదీన ఉదయం 10 గంటలకు షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8978521281 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## హైదరాబాద్‌లో పకడ్బందిగా బాధితుల/పౌర కేంద్రీకృత విధానం అమలు -నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్

ఇది తెలంగాణ రాష్ట్ర పోలీసుల చారిత్రాత్మక నిర్ణయం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేర బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ తీసుకున్న చారిత్రాత్మక బాధితుల/పౌర కేంద్రీకృత విధానాన్ని హైదరాబాద్ నగరంలో ఎంతో పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. తెలంగాణ సి.ఐ.డి. విభాగం రూపొందించిన నూతన "విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్" విధానం ప్రకారం..... కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా, ఇంటివద్దనుంచే ఫిర్యాదు అందించి,ఎఫ్.ఐ.ఆర్.ను నమోదు చేసుకోవచ్చున్నారు. నేరం జరిగిన తర్వాత శారీరకంగా ,మానసికంగా కుంగిపోయిన బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా,ఇంటివద్దనుంచే ఫిర్యాదు అందించి,ఎఫ్.ఆర్.ఐ. నమోదు చేసుకోవచ్చున్నారు. నేరం జరిగిన తర్వాత శారీరకంగా,మానసికంగా కుండిపోయిన బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళడం ఒక ప్రయాసగా మారకూడదనే సద్దుద్దేశ్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఈ గొప్ప ముందడుగు వేసిందని ఆయన చెప్పారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21 ) :గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఉద్యమకారుల సమస్యలపై చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చేలా తనవంతు సహకారం అందజేయాలని బుధవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

## మాడ్గుల విద్యుత్‌శాఖ ఏఇగా బాధ్యతలు చేపట్టిన ఆలంపల్లి రమేష్

★నూతన ఏఈ రమేష్‌ను సత్కరించి స్వాగతం పలికిన విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండల విద్యుత్‌శాఖ ఏఇగా పనిచేసిన శ్రీనివాసరావు గతకొన్ని రోజుల కిందట బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో షాద్‌నగర్ విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్‌గా పనిచేసిన ఆలంపల్లి రమేష్ పదన్నతిపై మాడ్గుల ట్రాన్స్‌కో ఏఈగా వచ్చారు. ఈ మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టిన నూతన ఏఈ రమేష్‌ను విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా నూతన ఏఈ ఆలంపల్లి రమేష్ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారం, వినియోగదారులకు నాణ్యమైన సేవలందించేందుకు శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల లైన్‌మెన్‌లు, సిబ్బంది పందుల సోమయ్యగౌడ్, మైనోద్దీన్, దస్రు, మేరావత్ రవినాయక్, బుర్రి కరుణాకర్, సురేష్, రవీందర్, రవీందర్‌రెడ్డి, శ్రీను, రసూల్, నరేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, కాంట్రాక్టర్ మోర సోమేష్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ః మద్యం తాగి వాహనాలు నడపరాదని చేవెళ్ల సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్, సీఐ భూపాల్‌శ్రీధర్, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం చేవెళ్ల కోర్టు, తహసీల్దార్, ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయాల్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని సూచించారు. అనంతరం హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వాహనదారులకు పువ్వులు, పెన్నులు ఇచ్చి అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శిరీష, కోర్టు, పోలీస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.



## తోటి ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- షాబాద్ మండల పిఆర్ టియు టియస్ ఆర్థిక సహాయం**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిడి బిక్షపతి మరణించిన విషయం తెలిసి పిఆర్ టియు టియస్ మండల శాఖ పిలుపుమేరకు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులు 75000 వేలు, తాళ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు 30000 వేలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధి కారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... పిఆర్ టి యు టియస్ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతి చెందిన బిక్షపతి కుటుంబానికి హార్థిక భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టియస్ మండల అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు ఎల్. నరసింహులు, కే. సుశీల, మండల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్ రెడ్డి, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోమార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 21)పట్టణ కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు పద్మశాలి సంఘం నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయుని జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శనీయమని ఆయన చూపిన దారిలో ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, చేనేత సంఘం నాయకులు మామిడి శెట్టి గోపాల్, గుద్దేటి మహేష్, మస్న ఆనంద్ కుమార్, ఏలే నిరంజన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.